క్లుప్తంగా

ఏఎంసీ అభివృద్ధికి కృషి



దువ్వాడ వాణిని కలిసిన ఏఎంసీ చైర్మన్ సుగ్గు పుణ్యావతి, నాయకులు

టెక్కలి: ఏఎంసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సుగ్గు పుణ్యావతి ఆదివారం టెక్కలిలో పలువురు నాయకులను మర్యాద పూర్వకంగా కలిశారు. వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి తదితరులను కలిసి తనకు కల్పించిన అవకాశంతో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీని మరింత అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షుడు జీరు బాబూరావు, నాయకులు పి.రవికుమార్‌రెడ్డి, ఎస్.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలువ పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ ప్రవీణ, సర్పంచ్ వామాక్షి

పలాస: మండలంలోని అల్లుకోల గ్రామంలో రూ.5లక్షల నిధులతో మురుగు కాలువ నిర్మాణానికి సర్పంచ్ దువ్వాడ వామాక్షి ఆధ్వర్యంలో ఎంపీపీ ఉంగ ప్రవీణ ఆదివారం శంకుస్థాపన చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో ఈ పనులు చేపడుతున్నట్లు పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, మచ్చ ధనరాజు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు గొర్లె వేణుగోపాలరావు, బి.డి.రావు, చింతాడ మాధవరావు, జె.సి.ఎస్. కన్వీనర్ దువ్వాడ రవి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

బొడ్డబడ సర్పంచ్ మృతి



రఘునాథ్ పాడీ(ఫైల్)

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని బొడ్డబడ గ్రామ పంచాయతీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు రఘునాథ్ పాడీ(57) మృతి చెందారు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఈయన ఆదివారం ఉదయం తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు తల్లి బృందావతి పాడి ఉన్నారు. రఘునాథ్ పాడి మృతి పట్ల జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మండల పార్టీ కన్వీనర్ పాతిర్ల రాజశేఖరరెడ్డి, నాయకులు సంతాపం తెలియజేశారు.

రాపాకకు సత్కారం




రాపాక చిన్నారావును సత్కరిస్తున్న ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు

కాశీబుగ్గ: జిల్లా గొర్రెలు, మేకల పెంపకదారుల సహకార సమాఖ్య అధ్యక్షుడు రాపాక చిన్నారావును పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు ఆదివారం సత్కరించారు. ఏటా నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు పాట్నూరు నవీన్, నెయ్యిల సింహాచలం, మల్లా శ్రీనివాసరావు, టంకాల రవికుమార్, తిరుమల, టి.ఈశ్వరరావు, సంగీత, మల్లా సురేష్‌కుమార్, తూముల శ్రీనివాసరావు, సుడియా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శిగా నాగేశ్వరరావు

ఇచ్ఛాపురం: వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శిగా పుల్లెల నాగేశ్వరరావును నియమిస్తూ ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయని జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ప్రత్తి విజయ్‌కుమార్, పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు, క్రిస్టియన్ సంఘ పెద్దలు నాగేశ్వరరావుకు అభినందనలు తెలియజేశారు.

సాగరతీరంలో పిక్నిక్ సందడి



స్వర్ణాపురం బీచ్‌లో పర్యాటకుల సందడి

ఇచ్ఛాపురం రూరల్: ఆంధ్రా–ఒడిశా సరిహద్దు స్వర్ణాపురం సాగర తీరంలో ఆదివారం సందడి నెలకొంది. భారీగా పర్యాటకులు, సందర్శకులు, యువతీ, యువకులు, విద్యార్థులు రావడంతో కళకళలాడింది. సముద్ర కెరటాల్లో చిన్నారులు కేరింతలు కొట్టగా, వన భోజనాలతో పెద్దలు ఉత్సాహంగా గడిపారు.

సేవలకు సలాం..!



సోంపేట : ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన బెంచీల వద్ద రోటరీ క్లబ్ సభ్యులు

- ఆపత్కాలంలో అండగా నిలుస్తున్న సేవా సంస్థలు
- సేవాభావం చాటుకుంటున్న దాతలు

సోంపేట : రోటరీ క్లబ్ ద్వారా అందజేస్తున్న సేవలు అభినందనీయమని రోటరీ జిల్లా గవర్నర్ రావూరి సుబ్బారావు అన్నారు. సోంపేట రోటరీ క్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు తన తండ్రి, ఆర్టీసీ ఉద్యోగి జ్ఞాపకార్థం బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం బెంచీలు, బోరు, మోటారు, వాటర్ ట్యాంకును ఏర్పాటు చేశారు. రోటరీ క్లబ్ ప్రతినిధి మల్లా తిరుమలరావు లక్ష రూపాయల నిధులతో సీబీఎం ప్రభుత్వ పాఠశాలకు గ్రిల్స్ ఏర్పాటు చేశారు. వీటన్నింటినీ రోటరీ గవర్నర్ సుబ్బారావు ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు టి.వి.కృష్ణారావు, టి.వి.రమణ, కె.రవికుమార్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్ సాయం

ఇచ్ఛాపురం రూరల్:మండలంలోని తులసిగాం గ్రామానికి చెందిన పొందర శిరీష కొంతకాలంగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతోంది. అసలే పేద కుటుంబం, ఆపై ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో సన్యాసిపుట్టుగ గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులు స్పందించారు. చికిత్స కోసం రూ.10వేలు నగదును ఆదివారం అందజేశారు.



ఇచ్ఛాపురం రూరల్: శిరీషకు సాయం అందిస్తున్న సభ్యులు

పేద విద్యార్థికి చేయూత

కవిటి: హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం కవిటి చింతామణి అమ్మవారి ట్రస్టు ద్వారా పేదవిద్యార్థికి అండగా నిలిచారు. విద్యార్థి పొల్లాయి జశ్వంత్ ఇంటర్మీడియట్ విద్య చదివేందుకు ఆదివారం కవిటిలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు చేతుల మీదుగా రూ.50,000 ఆర్థికసాయాన్ని అందించారు. ట్రస్ట్ అధినేతలు చింతామణికుమార్, ఇందిరాదేవిల ప్రోత్సాహంతో విద్యార్థి జశ్వంత్ తల్లికి ఈ మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో పాండవ శేఖర్, బెందాళం వెంకటేశ్వరరావు, ఏ.మధు, జన్ని లోకనాథం, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎస్జీఎఫ్ సంస్థ ఔదార్యం

కవిటి: మండలంలోని రాజపురం శ్రీశయన వీధికి చెందిన బత్తిన రాము కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎస్‌జీఎఫ్ సంస్థ ప్రతినిధులు ఆదివారం రూ.18 వేల నగదును బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

కృత్రిమ అవయవాల పంపిణీ

ఇచ్ఛాపురం: పట్టణంలోని రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఏడుగురికి కృత్రిమ చేతులను పంపిణీ చేశారు. ఆదివారం స్వేచ్ఛావతినగర్‌లోని రోటరీక్లబ్ ఫంక్షన్ హాల్‌లో క్లబ్ అధ్యక్షుడు రోహిత్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆర్.సుబ్బారావు మాట్లాడుతూ సమాజంలో ఉన్న నిరుపేదలు, ఆదరణకు నోచుకోని వారిని ప్రోత్సహించేందుకు క్లబ్ ముందంజలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ పి.దినేష్, బరంపురం రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జెనా, లింగరాజు, రోటరీ క్లబ్ కార్యదర్శి పి.రాజ్‌కుమార్, కె.రామారావు, రామకోటి, తులసీదాస్, అమీర్‌ఆలీ, నవీన్ చౌదరి, కృష్ణమూర్తి, డాక్టర్ త్రినాథ్, డాక్టర్ మోహన్ వెంకటేష్, గోపిచౌదరి, చిరంజీవి, వి.కె. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కవిటి: జశ్వంత్ తల్లికి నగదు అందిస్తున్న సర్పంచ్ పూడి లక్ష్మణరావు



కవిటి: రాము కుటుంబానికి నగదు అందిస్తున్న సభ్యులు



ఇచ్ఛాపురం:కృత్రిమ చేతులు అందజేస్తున్న రోటరీక్లబ్ ప్రతినిధులు

జిల్లాస్థాయి క్విజ్ పోటీల విజేత కాశీబుగ్గ



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఆర్డీఓ భరత్‌నాయక్

మందస: మండలంలోని హరిపురంలో శ్రీపవన పుత్ర సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. వివిధ మండలాల నుంచి 78 జట్లు పోటీలో పాల్గొన్నాయి. ప్రథమ బహుమతి కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టీం కైవసం చేసుకోగా, ద్వితీయస్థానాన్ని బొరివంక, తృతీయస్థానాన్ని మందస గెలుచుకుంది. 4 నుంచి 10 స్థానాల వరకు లొహరిబంద, కొత్తపల్లి, పొత్తంగి–సిరిపురం, హరిపురం, గీతం టాలెంట్‌స్కూల్, కాశీబుగ్గ, కవిటి బృందాలకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు. విజేతలకు పలాస ఆర్డీఓ భరత్‌నాయక్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.పాపాపారావు, స్పెషల్ గెస్ట్ లెఫ్టినెంట్ కె.సంజీవరావు, డాక్టర్ ఆర్.చిన్నంనాయుడు, ఎంఈఓ ఎం.భాస్కరరావు, వ్యవసాయాధికారి జి.నాగరాజు, ఎం.పాపారావు, వై.సోమేశ్వరరావు, గేదెల నరేష్, కొంచాడ సత్యవీర్, పాట్నూరు రాజు, పవనపుత్ర సేవాసంస్థ సభ్యులు రుంకు తారకేశ్వరరావు, బిల్లింగి ప్రకాశరావు, మజ్జి శంకర్, బిన్నళ శివ, మర్రి చిరంజీవి, కె.ధనుంజయ, ఎ.బాలరాజు, శ్రీకాంత్, మజ్జి భాస్కరరావు, అనిల్, వినోద్ పాల్గొన్నారు.

చాత్తాద శ్రీవైష్ణవ సంఘ సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న సంఘ అధ్యక్షుడు నారాయణస్వామి



ఆకట్టుకున్న నృత్యప్రదర్శన

కవిటి: ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చాత్తాద శ్రీవైష్ణవ సంఘ పురోభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని సంఘం నియోజకవర్గ నూతన అధ్యక్షుడు ఎస్.పి.నారాయణస్వామి అన్నారు. ఆదివారం కవిటికొత్తూరులో నియోజకవర్గ స్థాయి చాత్తాదశ్రీవైష్ణవ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం, ధనుర్మాస వనసమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. నారాయణ స్వామి దంపతులకు సన్మానం చేశారు.

'ఆయుష్మాన్ భవ'తో ఉచిత వైద్యం



హెల్త్‌కార్డులను పంపిణీ చేస్తున్న బాలకృష్ణ, సర్పంచ్ శ్రీను

వజ్రపుకొత్తూరు: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుస్మాన్ భవ ఆరోగ్య కార్డులతో ఉచిత వైద్యం పొందవచ్చునని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణ అన్నారు. ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఉద్దానం గోపినాథపురంలో హెల్త్‌కార్డులు పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యుడు కర్ని లోకనాథం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ డిక్కల తిరుమలరావు, సర్పంచ్ శ్రీను, ఉప సర్పంచ్ భీమారావు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశ కార్యకర్తలు మహిళలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పండగ ఆఫర్లతో జాగ్రత్త

టెక్కలి రూరల్: క్రిస్మస్, న్యూ ఇయర్ పండగ ఆఫర్లు అంటూ సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియాలో పంపించే ప్రకటనలు, లింకులు నమ్మి మోసపోవద్దని టెక్కలి ఎస్‌ఐ రామకృష్ణ హితవుపలికారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రానున్న ఫెస్టివల్స్‌ను అదునుగా తీసుకుని సైబర్ నేరగాళ్లు గిఫ్టులు పేరిట మెసేజ్‌లు పంపుతుంటారని చెప్పారు. అనవసర యాప్‌లు డౌన్‌లోడ్ చేసి లింక్ క్లిక్ చేయడం ద్వారా ఖాతా ఖాళీ అవుతుందన్నారు. సోషల్ మీడియా మెసేజ్‌లు ఫార్వర్డ్ చెయ్యవద్దని కోరారు.

కళాకారుల ఆత్మీయ సమ్మేళనం



కీర్తనలు ఆలపిస్తున్న కళాకారులు

మందస: ఉద్దాన ప్రాంతం ఆరాధ్యదైవమైన రట్టివల్లభనారాయణస్వామి ఆలయంలో ఆధ్యాత్మికత చోటు చేసుకుంది. ధనుర్మాస పుణ్యరోజులు సందర్భంగా భక్తి, స్వర సంగమం ఆధ్వర్యంలో కళాకారులంతా కలిసి ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బేతాళపురం పంచాయతీ రట్టి గ్రామంలో ఉన్న వల్లభనారాయణస్వామి ఆలయానికి ఎంతో చరిత్ర ఉంది. దీంతో ఈ ప్రాంతానికి చెందిన కళాకారులు స్వామి మీద ఓ కీర్తనను రచించి స్వరపరిచి విడుదల చేశారు. మందస రాజుల కాలంలో నిర్మించిన మత్స్యవల్లభనారాయణ స్వామి వైభవాన్ని కీర్తనల రూపంలో తీసుకురావడంపై స్థానికులు కళాకారులను అభినందించారు. కార్యక్రమంలో సంగీత మాస్టారు యర్ర దండాసి, కళాకారులు బొడ్డు గాంధీ, తలగాన కృష్ణ, చక్రి, దిలీప్‌కుమార్, తిరుపతిరావు, ఉద్ధండరావు, జీవన్‌రావు నిరంజన్, సింహాచలం, రట్టి వైకుంఠరావు పాల్గొన్నారు.

తీరప్రాంతంలో మెరైన్ గస్తీ

సోంపేట: బారువ మెరైన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తీరప్రాంతంలో మెరైన్ సీఐ డి.వి.జె.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం బందోబస్తు చర్యలు చేపట్టారు. బారువ తీర ప్రాంతంలో ఎస్‌ఐ ఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో గస్తీ కాశారు. సెలవుల నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులతో పాటు పరిసర ప్రాంత ప్రజలు చేరుకోవడంతో తీరం కిటకిటలాడింది. పర్యాటకులు మెరైన్ పోలీసులకు సహకరించాలని సీఐ కోరారు.

ఆర్‌బీకేల్లోనే ధాన్యం విక్రయించాలి



తేలుకుంచిలో రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ సహాయకుడు ప్రవీణ్

ఇచ్ఛాపురం రూరల్: మండలం, మున్సిపాలిటీ పరిధిలో ఎనిమిది రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నేపథ్యంలో రైతులు దళారీల బారిన పడకుండా నేరుగా ఆర్బీకేల ద్వారానే ధాన్యం అమ్మాలని వ్యవసాయ శాఖ ఏడీ జగన్‌మోహనరావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వ్యవసాయాధికారి తిలక్ వర్మ నేతృత్వంలో బెల్లుపడ, తేలుకుంచి, కేదారిపురం, బిర్లంగి, బూర్జపాడు, మండపల్లి, ధర్మపురం, లొద్దపుట్టి రైతు భరోసా కేంద్రాల్లో పీఏసీఎస్. ఆర్ష్ శాకాంబరి, ఆర్ష్ స్వేచ్ఛావతి ఏజెన్సీల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసిన నాలుగైదు రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాలో సొమ్ము జమ అవుతుందన్నారు. ధాన్యం సేకరణకు 43 జీపీఎస్ వాహనాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.

జయరామ్‌కు రాష్ట్రీయ గౌరవ్ అవార్డు



అవార్డు అందుకుంటున్న పోలాకి జయరామ్

సంతబొమ్మాళి: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో లక్షలాది మంది విద్యార్థుల జీవితాల్లో జీవన ప్రమాణాలు పెంపొందించేందుకుగాను సమాష్కర ఫౌండేషన్ రాష్ట్రీయ గౌరవ్ అవార్డుకు పోలాకి జయరామ్ ఎంపికయ్యారు. సంతబొమ్మాళి మండలం రుంకు హనుమంతుపురం గ్రామానికి జయరామ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఐటీ కంపెనీలో ప్రాజెక్టు మేనేజర్‌గా పనిచేస్తున్నారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ జ్యోత్స్న తిరునగిరి చేతుల మీదుగా ప్రదానం చేశారు. సాంఘిక సేవలు అందించినందుకు గాను ఈ అవార్డు అందజేశారు.

గిరిజన ఐక్యవేదిక నూతన కార్యవర్గం ఎన్నిక



ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం

మందస: గిరిజన ఐక్యవేదిక నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం రాత్రి మందసలో జరిగింది. అధ్యక్షునిగా సవర నీలకంఠం, ప్రధాన కార్యదర్శిగా సవర మాధవరావు, గౌరవాధ్యక్షునిగా సవర కామరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సవర ప్రశాంత్, పాండవ, భాపన్న, కార్యదర్శులుగా సవర కిరణ్, నరసింహా, నరేష్, కోశాధికారిగా సవర రామారావులను ఎన్నుకున్నారు. గిరిజనుల సమస్యలపై చర్చించి, పరిష్కరించడానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సవర హేమవతి, ప్రధాన కార్యదర్శి నారాయణచౌదరి, ఉపాధ్యక్షుడు సవర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: విద్యుత్ వెలుగులో ఈదుపురం కంద్రావార్డు చర్చి



కవిటి: కళింగపట్నంలో కాంతులీనుతున్న ఆంధ్రాబాప్టిస్ట్ చర్చి

క్రిస్మస్ సందడే సందడి



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

ఇచ్ఛాపురం రూరల్: క్రిస్మస్ సందర్భంగా చర్చిలు అందంగా ముస్తాబయ్యాయి. ఇప్పటికే పలుచోట్ల సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో 1962లో గలిసన్ దొర ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిను స్థాపించారు. క్రిస్మస్ సందర్భంగా ఈ చర్చిని విద్యుద్దీపాలతో అలంకరించారు. లక్ష్మీపురం, డొంకూరు, ఈదుపురం, కొఠారీ, మండపల్లి, ఇచ్ఛాపురం, పురుషోత్తపురం తదితర ప్రాంతాల్లోనూ క్రిస్మస్ సందడి నెలకొంది. ఇచ్ఛాపురం, ఈదుపురం, మండపల్లిలోని చర్చిలు విద్యుత్‌కాంతుల నడుమ శిలువలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. పాస్టర్ బిమ్మో బెహరా ఆధ్వర్యంలో ఈదుపురం, కొఠారీ, మండపల్లి, డొంకూరు గ్రామాల్లో సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. చిన్నారులు శాంతా క్లాజ్ వేషధారణలో అలరించారు.

కవిటి: మండలంలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవ ప్రార్థనామందిరాలు క్రిస్మస్ వేడుకలకు సర్వాంగ సుందరంగా సిద్ధమయ్యాయి. కళింగపట్నంలో వెలసిన ఆంధ్రాబాప్టిస్ట్ చర్చిను విద్యుద్దీపాలతో అలంకరించారు.

కాశీబుగ్గ: చినబాడం క్రిస్టియన్ ప్రేయర్ టెంపుల్‌లో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఆదివారం 65 మంది చిన్నారులకు నూతన వస్త్రాలు అందించారు. జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ బిషప్ డీఎస్‌వీఎస్ కుమార్ సమక్షంలో పలాస–కాశీబుగ్గ మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్, సతీమణి బబితా దంపతులు వీటిని అందజేసి ఉదారత చాటుకున్నారు.



ఇచ్ఛాపురం రూరల్: 61 ఏళ్ల చరిత్ర కలిగిన ఈదుపురం బాప్టిస్ట్ చర్చి

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు చినబాడంలో క్రిస్టియన్ ప్రేయర్ టెంపుల్ క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైంది. సోమవారం జరిగే వేడుకలకు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు.



కాశీబుగ్గ: చినబాడం క్రిస్టియన్ ప్రేయర్ టెంపుల్



కాశీబుగ్గ: వస్త్రాలు అందుకున్న చిన్నారులతో దాతలు

ప్రతిభా పరీక్షకు విశేష స్పందన



ప్రతిభాపరీక్షల విజేతలతో యు.వి.వి.ప్రతినిధులు, అతిథులు

పలాస: ఉద్దానం విద్యాభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో పలాస మండలం రంగోయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ప్రతిభా పరీక్షకు విశేష స్పందన లభించింది. ఉద్దానం ప్రాంతంలోని వివిధ హైస్కూళ్లకు చెందిన 325 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. యు.వి.వి.అధ్యక్షుడు ఇసాకోటి జోగారావు అధ్యక్షతన జరిగిన విద్యాసదస్సులో రిటైర్డు గ్రూప్–1 అధికారి జుత్తు తాతారావు, వైద్యులు తెప్పల ఆనంద్, మానసిక వికాస నిపుణుడు రాంబుడ్డి గణపతి, గ్రంథాలయ సంచాలకులు పుక్కళ్ల చిరంజీవి తదితరులు ప్రసంగిస్తూ క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రతిభా పరీక్షలో వంకల చరిష్మా, వంకల సుస్మిత, సాలిన రాహుల్ తొలి మూడు స్థానాలు సాధించారు. జె.ఇందు, కె.అశీష్, అనురాధ, పవన్, షమీ, హార్దిక, గుణశేఖర్లకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మొదటి పది స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు, ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొడ్డు చిన్నారావు, కన్వీనర్ కుత్తుం ప్రకాశరావు, బత్తిన ఓంకార్, కుత్తుం వినోద్, రెయ్యి కృష్ణారావు, డాక్టరు లక్ష్మీ ప్రసన్న, డాక్టరు మట్ట ఖగేశ్వరరావు, ఎంఈఓ సత్యం, కుత్తుం ప్రసాద్, గిడుగు రామ్మూర్తి తెలుగు భాష కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు బద్రి కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులు కాపాడాలి



బ్రాహ్మణతర్లా విద్యార్థుల మానవహారం

పలాస: వినియోగదారుల హక్కులను పరిరక్షించాలని, అందుకు తగిన అవగాహన కలిగి ఉండాలని వినియోగదారుల సంఘం అధ్యక్షుడు దువ్వాడ జనార్దనరావు చెప్పారు. పలాస మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు ఈ–కామర్స్, డిజిటల్ వర్తకం శకంలో వినియోగదారుల రక్షణ అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. వినియోగదారుల రక్షక చట్టం లోగో రూపంలో విద్యార్థులతో మానవ హారం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కొర్ల వైకుంఠరావు, వినియోగదారుల క్లబ్ ఇన్‌చార్జి కొయ్యల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.